మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

వాళ్లు కిరాయి రౌడీలు కాదు

- లైసెన్స్‌డ్ సెక్యూరిటీ ఏజెన్సీకి చెందిన వ్యక్తులు
- అన్ని రకాల ప్రభుత్వ అనుమతులున్నాయి
- రెండు వరుస దాడులతో ప్రాణరక్షణ కోసం పెట్టుకున్నాం
- రాయచోటి వైయస్సార్‌సీపీ మున్సిపల్ అభ్యర్థి జిన్నా షరీఫ్

రాయచోటి: రాయచోటి మున్సిపల్ ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ అభ్యర్థి జిన్నా షరీఫ్‌పై టీడీపీ గూండాలు ఈ ఉదయం దాడిచేశారు, దాడిచేసిన సమయంలో కారును కూడా ధ్వంసంచేశారని, షరీఫ్‌ను చంపేందుకు ప్రయత్నించారని షరీఫ్ కుటుంబం ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. పార్టీ అభ్యర్థిని కాపాడాల్సిన పోలీసులు, ఆయన భద్రతను పూర్తిగా గాలికి వదిలేశారని వాపో యింది. వరుసగా రెండురోజుల్లో షరీఫ్‌ను చంపేందుకు టీడీపీ గూండాలు ప్రయత్నిం చారన్నారు. పోలీసులు, అధికార పార్టీ నాయకులు కుమ్మక్కుకావడంతో, ప్రాణ రక్షణ కోసం అన్ని రకాల అనుమతులు ఉన్న ప్రైవేటు ఏజెన్సీని ఆశ్రయించామని షరీఫ్ కుటుంబీకులు వెల్లడించారు. అన్నిరకాల అనుమతులు ఉన్నాయి కాబట్టే, వారి విమాన ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాలేదని, చట్టపరమైన అనుమతులు ఉన్నాయి కాబట్టే, వారి వెపన్స్ తెచ్చుకోవడానికి అనుమతులు కూడా ఇచ్చారని తెలిపారు. ఈ ఉదయం జిన్నా షరీఫ్‌పై టీడీపీ గూండాలు దాడులు చేసి, హత్యాయత్నంచేసే సమయంలో అక్కడకు వచ్చిన పోలీసులు, షరీఫ్‌ను, అతని ప్రైవేటు భద్రతా సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారని, వెంటనే తెలుగుదేశం మీడియాకు చెందిన మీడియా వారిని కిరాయి గూండాలుగా చిత్రీ కరించే ప్రయత్నం మొదలుపెట్టిందన్నారు. పాత కేసుల్లో జప్తయిన తుపాకులను, ఈ ప్రైవేటు భద్రతా సిబ్బందివిగా చూపించే ప్రయత్నం జరుగుతోందన్నారు. కుట్రలు చేసి, తప్పుడు కేసుల్లో ఇరికించి, జిన్నా షరీఫ్‌ను ఎన్నికలకు దూరంచేయాలనే ఆలోచన చేస్తున్నారన్నారు. దీనిపై విచారణ చేయాలని, న్యాయపరమైన చర్యలకూ సిద్ధం అవుతామన్నారు. తప్పుడు ప్రచారాలు చేసే మీడియా సంస్థలపైనా కోర్టుల ద్వారా చర్యలకు దిగుతామన్నారు.

రాయచోటిలో వైయస్ఆర్‌సీపీ చైర్మన్ అభ్యర్థి జిన్నా షరీఫ్‌పై దాడికి యత్నం

రాయచోటిలో వైయస్ఆర్‌సీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి జిన్నా షరీఫ్‌పై దాడికి యత్నం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మదనపల్లి రోడ్డులోని మానస రెస్టారెంట్ వద్ద ఆయన కారును ధ్వంసం చేసినట్లు పేర్కొన్నాయి. అనంతరం పోలీసులు జిన్నా షరీఫ్‌ను సంబేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించగా, స్టేషన్‌ను టీడీపీ శ్రేణులు చుట్టుముట్టడంతో ఉద్రిక్తత నెలకొన్నట్లు సమాచారం. మరోవైపు మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని రాయచోటిలోకి రాకుండా అడ్డుకునేందుకు పట్టణ రింగ్‌రోడ్డు వద్ద టీడీపీ కార్యకర్తలు మోహరించినట్లు వైయస్ఆర్‌సీపీ వర్గాలు ఆరోపించాయి. ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేలా పోలీసులు భద్రత కల్పించాలని పార్టీ నేతలు కోరారు.